మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 117
పేజీలు : 3

సోమవారం 17 నవంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, నవంబర్ 16,మంథని :**



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన నవీన్ యాదవ్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబును ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ను మంత్రి అభినందనలు తెలియజే శారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాంత అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, ప్రజల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. నవీన్ యాదవ్ మాట్లాడతూ మంత్రి నాయకత్వంలో రాష్ట్ర ఐటీ రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి మంత్రి సూచనల మేరకు కృషి చేస్తానని అన్నారు.

## సగానికిపైగా ఎమ్మెల్యేలు

# నేరచరితులే






- ఆరుగురిపై హత్య కేసులు
- 90 శాతం మంది కోటీశ్వరులు
- డెమొక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక

**టీ మీడియా, నవంబర్ 16,ఢిల్లీ బ్యూరో :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 243 మంది ఎమ్మెల్యేలపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), బిహార్ ఎలక్షన్ వాచ్ సంచలన నివేదికను విడుదల చేశాయి. దీని ప్రకారం కొత్త ఎమ్మెల్యేల్లో సగం మందికిపైగా (130 మంది) క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఆరుగురిపై హత్య కేసులు ఉన్నాయి. ఈసారి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 218 మంది (90 శాతం) కోటీశ్వరులే. ఆయా ఎమ్మెల్యేలు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించారు. ఈ ఆసక్తికర వివరాల కోసం కథనాన్ని చదివేయండి.

### నేరచరితుల సంఖ్య 15 శాతం డౌన్

2020లో బిహార్‌లో ఎన్నికైన ఎమ్మెల్యేలలో 163 మంది (68 శాతం) నేర చరితులు. ఈసారి ఎన్నికైన ఎమ్మెల్యేలలో 130 మంది (53 శాతం) నేర చరితులు. 2020 నాటితో పోలిస్తే, ఈసారి నేరచరిత్ర కలిగిన ఎమ్మెల్యేల సంఖ్య 15 శాతం తగ్గింది. తీవ్ర క్రిమినల్ కేసులున్న ఎమ్మెల్యేలు: కొత్త ఎమ్మెల్యేలలో 102 మంది (42 శాతం)పై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. 2020 ఎన్నికల్లో ఈ తరహా కేసులు కలిగిన 51 శాతం మంది ఎన్నికయ్యారు. అంటే ఈ కేటగిరీలోనూ నేరచరితుల సంఖ్య తగ్గింది.

హత్య కేసులు

### 6 మంది కొత్త ఎమ్మెల్యేలపై హత్య కేసులు ఉన్నాయి.

హత్యాయత్నం కేసులు: 19 మంది కొత్త ఎమ్మెల్యేలపై హత్యాయత్నం కేసులు ఉన్నాయి.మహిళలపై నేరాలు: మహిళలపై దారుణాలకు సంబంధించిన కేసులను 9 మంది కొత్త ఎమ్మెల్యేలు ఎదుర్కొంటున్నారు.పార్టీల వారీగా తీవ్ర నేరారోపణలున్న ఎమ్మెల్యేలుమజ్లిస్ : 5 మందిలో నలుగురు (80 శాతం),ఆర్‌జేడీ : 25 మందిలో 14 మంది (56 శాతం),ఎల్‌జేపీ (రామ్ విలాస్): 19 మందిలో 10 మంది (53 శాతం),కాంగ్రెస్: 6 మందిలో ముగ్గురు (50 శాతం),సీపీఐ -ఎంఎల్ : 2 మందిలో ఒకరు (50 శాతం),బీజేపీ : 89 మందిలో 43 మంది (48 శాతం),జేడీయూ : 85 మందిలో 23 మంది (27 శాతం),రాష్ట్రీయ లోక్ మోర్చా: 4 మందిలో ఒకరు (25 శాతం),సీపీఐ(ఎం): 1,ఇండియన్ ఇన్‌క్లూజివ్ పార్టీ : 1,బీఎస్పీ : 1.

### 90 శాతం మంది కోటీశ్వరులే

ఈసారి బిహార్‌లో ఎన్నికైన ఎమ్మెల్యేలలో 90 శాతం మంది కోటీశ్వరులే ఉండటం విశేషం. మొత్తం 243 మందిలో 218 మందికిపైగా రూ.కోట్లు విలువైన ఆస్తులను కలిగి ఉన్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారిలో 194 మందే (81 శాతం) కోటీశ్వరులు. ఈ గణాంకాలు ఎన్నికల రాజకీయాల్లో పెరుగుతున్న ఆర్థిక ప్రభావానికి నిలువెత్తు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. గెలిచిన అభ్యర్థుల సగటు ఆస్తులు కూడా ఆశ్చర్యకర స్థాయిలో ఉన్నాయి. ప్రతి ఎమ్మెల్యేకు సగటున రూ.9.02 కోట్ల ఆస్తులు ఉండటం గమనార్హం. బిహార్ రాజకీయాల్లో ఆర్థికంగా బలమైన అభ్యర్థుల ఆధిపత్యం పెరిగిన తీరుకు ఈ గణాంకాలు అద్దంపడుతున్నాయి. 2010 అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్ర ఎమ్మెల్యేలలో కేవలం 45 మందే కోటీశ్వరులు. గత 15 ఏళ్లలో బిహార్‌లో కోటీశ్వరులైన ఎమ్మెల్యేల సంఖ్య ఏకంగా నాలుగు రెట్లు పెరిగింది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు హతం



**టీ మీడియా, నవంబర్ 16, సుక్మా :** ఛత్తీస్?గఢ్?లో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ చురుగ్గా సాగుతోంది. సుక్మా జిల్లాలో ఆదివారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగినఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. ఆ తర్వాత మావోయిస్టుల వద్ద ఉన్న 303 రైఫిల్, బీజీఎల్ లాంచర్లు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్?కౌంటర్?లో మృతి చెందినవారిని మిలిషియా కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడైన మడ్వి దేవా, సీఎన్ఎం కమాండర్ పోడియం గంగి, కిష్టారం ఏరియా కమిటీ సభ్యుడు సోడి గంగిగా గుర్తించారు. ఎన్?కౌంటర్?లో హతమైన మావోస్టులపై చెరో రూ.5 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు.సుక్మా జిల్లాలోని భేజ్జీ, చింతగుఫా సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో జిల్లా రిజర్వ్?గార్డ్ (డీఆర్?జీ) ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్ ఆదివారం ఉదయం తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం నుంచి ఇరువైపుల నుంచి కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతం అయ్యారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. గతంలో అమాయక ప్రజలపై జరిగిన అనేక దాడుల్లో వీరి హస్తం ఉందని అధికారులు తెలిపారు.

మరణించిన మావోయిస్టుల పేర్లు, వారి హెూదాలు మడ్వి దేవా

ఇతడు మిలిషియా కమాండర్, ప్రసిద్ధ స్నిపర్, కొంటా ఏరియా కమిటీ సభ్యుడు. మడ్వి దేవాపై రూ.5 లక్షల రివార్డు ఉంది. అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు తీయడం, సైనికులపై దాడుల్లో మడ్వి దేవా హస్తం ఉంది.

పోడియం గంగిసీఎన్ఎం కమాండర్ అయిన పోడియం గంగి, కొంటా ఏరియా కమిటీ సభ్యురాలు. ఆమెపై రూ.5 లక్షల రివార్డు ఉంది.సోడి గంగి కిష్టారామ్ ఏరియా కమిటీలో చురుకైన సభ్యురాలు. ఆమెపై రూడా రూ.5 లక్షల రివార్డు ఉంది.

### చివరి అంకంలో మావోయిజం'

కాగా, సుక్మా జిల్లా ఎన్?కౌంటర్?పై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పట్టిలింగం స్పందించారు. బస్తర్ ప్రాంతంలో మావోయిజం ఇప్పుడు చివరి దశలో ఉందన్నారు. మావోయిస్టు కేడర్ హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప వారికి వేరే మార్గం లేదని తెలిపారు. నిర్ణీత సమయంలోపు బస్తర్?లో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అన్నారు. సైనికుల ధైర్యం మావోయిస్టుల వ్యూహాన్ని విఫలం చేసిందన్నారు. "ఈ ఎన్?కౌంటర్ మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ. 2025లో ఇప్పటివరకు 233 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఉన్నత స్థాయి కేంద్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లీడర్లు ఉన్నారు." అని సుందర్ రాజ్ తెలిపారు.

## మరో వైద్యురాలు

# అరెస్ట్

### 10 రోజులు అక్కడే ఉన్న ఉమర్



**టీ మీడియా, నవంబర్ 16,ఢిల్లీ :**

దేశ రాజధాని ఢిల్లీ జరిగిన పేలుడు ఘటన భారతావనిని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఈ ఘటనలో ఎంతో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి ఘోరానికి పాల్పడిన ఉన్మాదులను బయటకు లాగాలని దర్యాప్తు బృందాలు కంకణం కట్టుకున్నాయి. ఈ నేపథ్యంలోనే జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. ఆమె హరియాణా వాసిగా గుర్తించారు. అయితే ఇటీవల అరెస్టు అయిన నిషేధిత జైషే మహ్మద్?, అన్సార్? గజ్?వత్? ఉల్ హింద్? ఉగ్ర సంస్థలతో సంబంధమున్న ముగ్గురు వైద్యుల్లో ఒకరైన అదీల్? అహ్మద్?తో ఆమెకు పరిచయం ఉన్నట్లు తెలిపారు.అనంత్?నాగ్?లో ప్రియాంక ఉంటున్న వసతి గృహంపై దాడి చేసి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయంపై మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి ఆమె మొబైల్? ఫోన్?, సిమ్? కార్డును ఫోరెన్సిక్? బృందాలు పరిశీలిస్తున్నాయని తెలిపారు. దాదాపు 200మంది కశ్మీర్ వైద్యులపైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న కశ్మీర్ విద్యార్థులపైనా నిఘా పెట్టామన్నారు. మరోవైపు దిల్లీలో ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన బాంబర్ డాక్టర్ ఉమర్ హరియాణాలోని నూహ్‌లో కొన్ని రోజులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పేలుడుకు 10 రోజుల ముందే అక్కడి హిదాయత్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకున్నాడని, ఈ ఘటనకు ముందు వరకు ఆ ఇంట్లోనే ఉన్నాడని తెలిపారు.

నవంబర్ 10వ తేదీన అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో అతడు తన ఐ-20 కారులో పేలుడు పదార్థాలను తీసుకొని బయల్దేరాడని చెప్పారు. వాస్తవానికి అతడు ఫిరోజ్‌పుర్‌లోని ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేయడానికి యత్నించాడని, అది సాధ్యం కాకపోవడంతో చివరికి నూహ్‌కు వచ్చి ఓ ఇల్లు అద్దెకు తీసుకొని ఉన్నట్లు దర్యాప్తు బృందాలు చెబుతున్నాయి. ఆ ఇంట్లో అతడు ఉంటున్నట్లు చుట్టుపక్కలవారికి కూడా తెలియదని పేర్కొన్నారు. ఆ జిల్లాలో ఇంటెలిజెన్స్ వర్గాలకు ఎటువంటి అనుమానం రాలేదని, స్థానికంగా ఉన్న ఓ అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌కు అమర్చిన సీసీ కెమెరాల్లో ఉమర్ కారు ఆ కాలనీలోకి ప్రవేశిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

### అసలేం జరిగింది?

దిల్లీలో ఎర్రకోటకు అతి సమీపంలో కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని పోలీసులు గుర్తించారు. అనంతరం అతడితో సంబంధమున్న ఐదుగురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్రసంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. దీంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర డాక్టర్లపై కూడా నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడంతోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు. అదే కళాశాలలో చదివిన మరో ఇద్దరిని శనివారం ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

మీ యొక్క
అమూల్యమైన ఓటు
వేసి నన్ను నా
ప్యానెల్ ను
గెలిపించిన ప్రతి
ఒక్కరికి పేరుపేరునా
హృదయపూర్వక
ధన్యవాదములు



సదా మీ సేవలో
మీ మెంతుల శ్రీశైలం ( MS)

## తెరుచుకున్న శబరిమల ఆలయం

41రోజుల పాటు మండల పూజ

2లో..

## మైక్రోసాఫ్ట్ పేరుతో


# సైబర్ మోసాలు


- 21 మంది అరెస్ట్
- పరారీలో ప్రధాన నిందితుడు

**టీ మీడియా, నవంబర్ 16, బెంగళూరు :**

బెంగళూరులో మైక్రోసాఫ్ట్ పేరుతో అమెరికన్ పౌరులను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠాను కర్ణాటక పోలీసులు అరెస్టు చేశారు. 'మస్క్ కమ్యునికేషన్' అనే నకిలీ సాఫ్ట్?వేర్ సంస్థను నిర్వహిస్తూ ఈ మోసాలకు పాల్పడుతున్న 21 మందిని అరెస్టు చేశారు.

3లో..



# తెరుచుకున్న శబరిమల ఆలయం

## 41రోజుల పాటు మండల పూజ



**టి మీడియా, నవంబర్ 16 ,శబరిమల:**
శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్. మండల-మకరవిళక్కు సీజన్?లో భాగంగా అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకుంది. సాయంత్రం 5 గంటలకు ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో ఆలయ తలుపులను తెరిచారు. ఈ క్రమంలో భక్తుల భద్రత, సౌకర్యాల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**సోమవారం నుంచి భక్తులకు అనుమతి**
ఆదివారం సాయంత్రం ప్రారంభ పూజను ఆలయ ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి నిర్వహించారు. ఆచారబద్ధంగా పూజ ప్రారంభమైన తర్వాత శ్రీకోవిల్ (గర్భగుడి) నుంచి తీసుకువచ్చిన జ్వాలను ఉపయోగించి పవిత్రమైన 18 మెట్లు వద్ద అధి (పవిత్ర మంట)ను వెలిగిస్తారు. సుమారు 6.30 గంటలకు ప్రధాన పూజారి ఆలయంలో అభిషేక కార్యక్రమం ఉంటుంది. ఆదివారమే ఆలయాన్ని తెరిచినప్పటికీ వృశ్చిక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు అధికారిక ఆచారాలు, కొత్త పూజారులు తలుపులు తెరవడంతో తీర్థయాత్ర సీజన్ మొదలవుతుంది. ఆ రోజు నుంచి భక్తులను అయ్యప్ప దర్శనం కోసం అనుమతిస్తారు.

**ఏర్పాట్లు చేసిన టీబీడీ**
మండల-మకరవిళక్కు తీర్థయాత్ర సీజన్?కు సంబంధించిన ఏర్పాట్లను ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు (టీబీడీ) కొత్తగా నియమించిన పరిపాలనా కమిటీ పర్యవేక్షిస్తోంది. మాజీ ప్రధాన కార్యదర్శి కె.జయకుమార్ టీబీడీ అధ్యక్షుడిగా, మాజీ మంత్రి కె.రాజు టీబీడీ బోర్డులో సభ్యుడిగా ఎంపికయ్యారు. వీరు రెండేళ్లపాటు ఈ పదవిలో ఉండనున్నారు. శబరిమలలో బంగారు తాపడం వివాదం నేపథ్యంలో వీరు కొత్తగా బాధ్యతలు స్వీకరించారు.

**అందుబాటులో స్పాట్ బుకింగ్ కేంద్రాలు**
ఆన్?లైన్?లో టికెట్లను బుక్ చేసుకుని ప్రతిరోజు 70,000 మంది భక్తులు శబరిమల అయ్యప్పను దర్శించుకోవచ్చు. పంబ, నీలక్కల్, ఎరుమేలి, వండిపెరియార్ సత్రం, చెంగన్నూర్?లలో స్పాట్ బుకింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అయ్యప్ప దర్శనానికి ఆన్?లైన్ బుకింగ్ తప్పనిసరి. అయ్యప్ప దర్శన టికెట్లను %ఝఝతీఱ-ఝశ్రీఖశీఅశ్రీఱఅవ.శీతీస్త్ర% వెబ్?సైట్ నుంచి బుక్ చేసుకోవచ్చు. వృశ్చిక మాసం మొదటి రోజు సోమవారం (నవంబర్ 17) నుంచి ఆలయం తెల్లవారుజామున 3 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తెరిచి ఉంటుంది. మళ్లీ మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 11 వరకు తెరిచి ఉంటుంది.

గణపతి హోమం, అష్టాభిషేకం, నెయ్యాభిషేకం, ఉష పూజ, ఉచ్చ పూజ, నిత్య పూజ, పుష్పాభిషేకం కోసం ఆన్?లైన్ బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. ఆన్?లైన్ ద్వారా ఇంటి నుంచే స్వామివారి ప్రసాదాలన్నింటినీ బుక్ చేసుకోవచ్చు. ఆన్?లైన్ వర్చువల్ క్యూ బుకింగ్ కూడా ప్రారంభమైంది. పంబా, నీలక్కల్, ఎరుమేలి, వండిపెరియార్, చెంగన్నూర్?లలో లైవ్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. 20,000 మంది స్పాట్ బుకింగ్ ద్వారా శబరిమల అయ్యప్పను దర్శించుకోవచ్చు. ఆన్?లైన్ టికెట్లు బుక్ చేసి రద్దు చేసుకుంటే, ఆ కోటాను కూడా లైవ్ బుకింగ్‌గా మారుస్తారు. ఇది అందరికీ దర్శన అవకాశాన్ని కల్పిస్తుంది.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**
అలాగే శబరిమల అయ్యప్ప దర్శనం కోసం క్యూలో వేచి ఉండే భక్తులకు బిస్కెట్లు, తాగునీరు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. చిన్నారులు, మహిళల కోసం ప్రత్యేక క్యూ వ్యవస్థను తీసుకొచ్చారు. దొంగల నుంచి భక్తుల రక్షణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను, మాలికప్పురంలోని అన్నదాన మండపంలో భక్తులకు తగినంత ఆహారం లభించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. శబరిమల కొండ ఎక్కేటప్పుడు కండరాల నొప్పితో బాధపడే యాత్రికులకు సహాయం చేయడానికి సన్నిధానంలో 24 గంటల ఉచిత ఫిజియోథెరపీ కేంద్రం పనిచేస్తుంది. పంబా, సన్నిధానంలో ఆఫ్ రోడ్ అంబులెన్స్?లు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా 41రోజుల పాటు జరిగే మండల పూజ డిసెంబర్ 27న ముగుస్తుంది. అదే రోజు రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసేస్తారు. మళ్లీ డిసెంబర్ 30న మకరవిలక్కు కోసం ఆలయాన్ని తెరుస్తారు. 2026 జనవరి 14న మకర జ్యోతి దర్శనం ఉంటుంది. అదే నెల 20న ఆలయాన్ని మూసివేస్తారు.

## ఆక్సిమెడ్ గాస్ ఇండస్ట్రీస్

- ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**టీ మీడియా, నవంబర్ 16,మేడ్చల్:**
పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ సుల్తాన్ పూర్ లోని మెడికల్ డివైస్ పార్క్ వద్ద ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్సిమెడ్ గాస్ ఇండస్ట్రీస్ ని ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ సరైన వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించడం, క్రమం తప్పకుండా నిర్వహణ పరికరాలను నిర్వహించడం, వాయువుల సరైన నిల్వ మరియు నిర్వహణను నిర్ధారించడం తదితర భద్రత వంటి ముఖ్యమైన చర్యలను చూసుకోవాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపెట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్లు అనంత స్వామి ముదిరాజ్, మురళి యాదవ్, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, ధర్మా రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, 24వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, జిన్నారం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేశ్, నిర్వాహకులు తిరుమలేష్, చంద్ర, మల్లేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బస్సు జాత కరపత్రాలా విష్కరణ

**టి మీడియా, నవంబర్ 16, నెల్లికుదురు:**
సిపిఐ ఆవిర్భవించి 100 సం.లు పూర్తయిన సందర్భంగా ఈనెల 20న జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో నిర్వహించే బస్సు జాతకర పత్రాలను ఆదివారం నెల్లికుదురులో ఆ పార్టీ ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వారి పెల్లి వెంకన్న మాట్లాడుతూ.. పార్టీ వందేళ్లు పూర్తి సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే భారీ బహిరంగ సభ విజయవంతానికి లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి తూటి వెంకటరెడ్డి,చిర్ర సత్యనారాయణ, కొట్టే లక్ష్మి ,గుంటూరు పద్మ ,వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శెట్టి బలిజ సంక్షేమ సంఘం వార్షికోత్సవం



**టీ మీడియా, నవంబర్ 16,మేడ్చల్:**
శెట్టిబలిజ వనభోజన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుబ్బల లక్ష్మీనారాయణ బీసీ జాబితా నుంచి తొలగించిన శెట్టి బలిజ కులాన్ని వెంటనే చేర్చాలని డిమాండ్ రంగారెడ్డి నగర్ నుంచి బస్సులలో భారీగా తరలిన శెట్టి బలిజ లురంగారెడ్డి నగర్ శెట్టిబలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి కార్తిక మాసంలో నిర్వహించే వనభోజనం మహోత్సవము ఏదో ఒక దేవాలయం దగ్గర కుటుంబాలన్నీ కలుపుకొని కుటుంబాల సమేతంగా వనభోజన కార్యక్రమం నిర్వహించబడుతుంది. దానిలో భాగంగా ఈ సంవత్సరం ములుగు జిల్లా వర్గల్ సరస్వతి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున శెట్టి బలిజ యువతి యువకులు జాతి పెద్దలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. శెట్టిబలిజ కులాన్ని బీసీ జాబితా నుంచి తెలంగాణ ప్రభుత్వం తొలగించింది. ఈ ప్రభుత్వం అయినా శెట్టిబలిజ కులాన్ని బీసీ జాబితా లో చేర్చే వరకు మా పోరాటం కొనసాగుతుందని ఈ ప్రభుత్వం కూడా గెలిచిన వెంటనే చేరుస్తామని హామీ విస్మరించిందని ఇకనైనా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయం..

- మహాన్న ప్రసాద వితరణ



**టి మీడియా ,నవంబర్ 16 ,నెల్లికుదురు:**
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు శ్రీ శివ పార్వతీ సహిత భక్త మార్కండేయ స్వామి ఆలయం వద్ద కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహాన్నప్రసాద వితరణ నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.అంతకు ముందు భక్తులు స్వామి వారిని దర్శించుకొని ఆలయ అర్చకులు వెలుకూచి నాగయ్య శాస్త్రి వేదమంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు.పూజా ద్రవ్యాలు సమర్పించుకొని భగవత్కృపకు పాత్రులయ్యారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి వెంకటేశ్వర్లు,వేముల సుధాకర్, పాము రవీందర్,వెంకటనారాయణ,పాము ఉపేందర్, బేతు ఎల్లయ్య,మామిడాల సత్యనారాయణ,వేముల శ్రీనివాస్,డా.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా పడిపూజ కార్యక్రమంలో బికెఆర్



**టీ మీడియా, నవంబర్ 16,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 12వ వార్డ్ వినాయక నగర్ రవి నాయక్ నివాసంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఈ పూజ కార్యక్రమంలో వారితో పాటు దుండిగల్ గ్రామ మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కావలి గణేష్ కార్యదర్శి ఏఆర్ సాదు యాదవ్ 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం యాదవ్ పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది.

## టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక



**టీ మీడియా ,నవంబర్ 16 ,కొణిజర్ల :**
మండల పరిధిలో బీసీ గురుకుల కళాశాలలో శనివారం 2025-26 టీఎస్ యూటిఎఫ్ మండలమహాసభలో నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షులుగా చిలుకూరు వీరస్వామి,ప్రధాన కార్యదర్శిగా మాదల ప్రసాదరావు మండల ఉపాధ్యక్షులుగా టి రత్న సుశీల, దీటి శ్రీనివాసరావు కోశాధికారిగా ఎస్కే ఖాదర్ కార్యదర్శులుగా టీ రమణ, బి కనకవల్లి, ఏ పుల్లారావు, ఎండి మొహిద్దిన్ ,దశరథ్, ఆర్ బాలయేసు, జి.క్రాంతికుమార్,ఎస్.నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వైరా మండల ప్రధానకార్యదర్శి ఏ.సుధాకర్ వ్యవహరించారు.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రంజాన్ , వైరా మండల ట్రేజరర్ హనుమంతురావు ,బి.రామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

## సతీష్ కన్నుమూత తీరనిలోటు

- ఎమ్మెల్యే మురళీ నాయక్



**టి మీడియా, నవంబర్ 16 ,ఇనుగుర్తి:**
మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మారెపాక సతీష్ చిన్న వయసులోనే అకాల కన్నుమూత తీరనిలోటని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఆక్సిడెంట్ లో గాయాలపాలై చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన సతీష్ భౌతికకాయాన్ని ఎమ్మెల్యే ఆదివార సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చే ప్రయత్నం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆపద సమయంలో ఆరోగ్య రక్ష ఎల్వోసీ

- బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు



**టీ మీడియా, నవంబర్ 16,మేడ్చల్:**
130 - సుభాష్ నగర్ డివిజన్ కు సూరారంకు చెందిన బోగిని రవి, సబేరా భానులు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితులు బోగిని రవి(1,50,000/- రూపాయలు), సబేరా భాను (75,000/- రూపాయలు) లకు రూపాయలను మంజూరు చేయించగా ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బాధితుడికి ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో ఆరోగ్య రక్ష ఎల్వోసీ అని, అత్యవసర సమయంలో ఆసుపత్రి వైద్యానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు బలరామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివాజీ, ఇస్మాయిల్, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, శివా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



**టీ మీడియా నవంబర్ 16 కామేపల్లి:**
ఆరోగ్యవంతుల రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కామేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. తిరుమల సేవా ఫౌండేషన్ చైర్మన్ చల్లా తిరుమల్ రావు జన్మదిన సందర్భంగా ముచ్చర్లలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. శిబిరంలో 35 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చల్లా తిరుమలరావు మాట్లాడుతూ సకాలంలో రక్తం లభించక తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులు ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తామంతా వారందరికీ అండగా ఉన్నామంటూ యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుమల కొండ నాగరాజు, ప్రధాన కార్యదర్శి చల్లా సాయికుమార్, నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు, కోలా లక్ష్మీనారాయణ, వేముల వెంకటనారాయణ, రాయల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.




## రైతులను ఆదుకోవాలి

- సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి
- జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ

**టీ మీడియా, నవంబర్ 16, కామేపల్లి:**
వ్యవసాయ రైతులకు పత్తి చేతికి వస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామేపల్లి మండల కేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను అన్ని విధాల సౌకర్యం కల్పించి దూర ప్రాంతానికి వెళ్లకుండా దళారుల బారిన పడి మోసపోకుండా చర్యలు తీసుకొని ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులుసిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ కోరారు.ఆదివారం కామేపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో పత్తి వ్యాపారులు తక్కువ ధరకే కొనుగోలు చేసి రైతులకు నష్టం కలిగిస్తున్నారని అన్నారు.సీసీఐ కేంద్రం లేకపోతే రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు పత్తిని అమ్మి నష్టపోతారని తెలిపారు.తేమ శాతం పేరుతో దళారులు రైతులను నిలువునా ముంచి మోసం చేస్తున్నారన్నారుఎకరానికి రూ. 50 వేలు బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల సిపిఎం పార్టీ నాయకులు బాదవత్ శ్రీను,వింజం నాగభూషణం, కాటి కాటిన్ని కృష్ణమూర్తి,కిన్నెర రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ పక్కా వ్యూహం....సీఐ దూకుడు

### చీకటి కేంద్రం బద్దలు



**టీ మీడియా, నవంబర్ 16, మహబూబాబాద్ :**
జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర బజార్..కుటుంబాలు నివసించే ఈ ప్రాంతంలో కొంతకాలంగా స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న ఓ అసాంఘిక కార్యకలాపంపై డీఎస్పీ తిరుపతయ్య గారు ప్రత్యేక దృష్టి సారించారు. స్థానికులు పడుతున్న ఇబ్బందులను, వారి ఆవేదనను తీవ్రంగా పరిగణించిన ఆయన, ఈ చీకటి దందాను అరికట్టేందుకు పక్కా ప్రణాళిక వేశారు. ఆయన వ్యూహం ఫలించింది. ఆయన పర్యవేక్షణలో, మహబూబాబాద్ పట్టణ పోలీసులు మెరుపు దాడి చేసి ముఠా ఆట కట్టించారు

**డీఎస్పీ వ్యూహం.. సీఐ అమలు** డీఎస్పీ తిరుపతయ్య గీసిన పక్కా ప్లాన్ మేరకు, మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి గారు తమ బృందాన్ని రంగంలోకి దించారు. వెంకటేశ్వర బజార్‌లోని ఓ కిరాయి ఇంట్లో వ్యభిచారం జరుగుతుందన్న ఖచ్చితమైన సమాచారంతో, సీఐ మహేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, టౌన్ ఎస్ఐ సూరయ్య గారు తన సిబ్బందితో కలిసి ఆ ఇంటిపై మెరుపుదాడి చేశారు. ?అక్కడ సోదాలు చేయగా, అంబాల శోభ మరియు అంబాల రమ అనే ఇద్దరు మహిళలు, మరో ఇద్దరు మహిళలతో వ్యభిచారం నిర్వహిస్తూ డబ్బు సంపాదిస్తున్నట్లు అంగీకరించారు.ఈ దాడి గురించి టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "వెంటనే ఆ నలుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నాం. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. పట్టణంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు," అని ఆయన హెచ్చరించారు.

**ఊపిరి పీల్చుకున్న స్థానికులు** స్థానికుల ఆవేదనకు ఇంత త్వరగా స్పందించి, పక్కా ప్రణాళికతో ఈ దందాను అరికట్టిన డీఎస్పీ తిరుపతయ్య గారికి, ఆయన ఆదేశాలను పక్కాగా అమలు చేసిన సీఐ మహేందర్ రెడ్డి గారికి, ధైర్యంగా దాడి నిర్వహించిన ఎస్ఐ సూరయ్య గారికి మరియు సిబ్బందికి ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు తమ ప్రాంతానికి పట్టిన పీడ విరగడైందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఒక్క సంఘటనతో పోలీసు వ్యవస్థపై, ముఖ్యంగా డీఎస్పీపై తమకు భరోసా రెట్టింపు అయ్యిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు



**టీ మీడియా, నవంబర్ 16, సింగరేణి (కారేపల్లి):**
సింగరేణి మండల తహసిల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ ఆకస్మిక పరిశీలనలో, సాదా బైనామా సంబంధిత పత్రాలు, రెవెన్యూ సదస్సుల ఫైళ్లు, భూ రికార్డులు, పెండింగ్ దరఖాస్తులు వంటి అనేక కీలక అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలకు సేవలందించే విధానంపై, ఫైళ్ల ప్రాసెసింగ్ వేగం, రికార్డుల పారదర్శకతపై తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి సూచనలు చేసినట్లు సమాచారం. ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించాలని, అక్రమ బైనామా లావాదేవీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. తనిఖీ సందర్భంగా సంబంధిత రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.

## ఆకాల శిశువుల ఆరోగ్యంపై అవగాహన అవసరం

-అంకుర ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాకేష్, శ్రీనిధి
- 'ప్రీమెచ్యూరిటీ డే' పై అంకుర, ఆయు 5కే రన్ సక్సెస్



**టి మీడియా,నవంబర్ 16,ఖమ్మం:**
ఆకాల శిశువు (ప్రీ మెచ్యూర్ బేబీ)లకు సంబంధించి ఆరోగ్య పరంగా ఏర్పడిన సమస్యలపై అవగాహన అవసరమని అంకుర' ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చల్లగుళ్ల రాకేష్ డాక్టర్ శ్రీనిదిలు అన్నారు. ప్రపంచ ప్రీ మెచ్చురిటీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను అంకుర ఆసుపత్రి, ఆయు పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఖమ్మం లకారం ట్యాంకుబండ్ నుంచి అంకుర ఆసుపత్రి వరకు 5కే రన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో వారు మాట్లాడుతూ తల్లికి డయాబెటిస్, ఆదిక మానసిక ఒత్తిడి, గర్భాశయంలో ఇన్ఫెక్షన్లు వంటి ఎన్నో కారణాలు ఉంటాయనీ, కొన్నిసార్లు కవలలు పుట్టే సందర్భంలోనూ ప్రీమెచ్యూరిటీ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అవగాహనతో వైద్యులను సంప్రదించి నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఎన్ఐసీయు) పర్యవేక్షణలో ఉంచడం ద్వారా వాటిని అధికమించవచ్చున్నారు. శరీర ఉష్ణోగ్రత. నిద్ర, పోషకాహారం, వ్యాధి నిరోధకశక్తి పెంపొందించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సుమారు 400 మందికి పైగా 5కే రన్లో పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రముఖ టీవీ యాంకర్ రవి. అంకుర ఆసుపత్రి స్త్రీ పిల్లల వైద్య నిపుణుల బృందం, సిబ్బంది, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్, పలువురు ప్రముఖ వైద్యులతోపాటుగా అంకుర ఆసుపత్రి సిబ్బంది నాగళ్ల అన్వేష్, మట్టా రమేష్.. కందిమళ్ల రామారావు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ పేరుతో సైబర్ మోసాలు

- 21 మంది అరెస్ట్
- పరారీలో ప్రధాన నిందితుడు

**టీ మీడియా, నవంబర్ 16, బెంగళూరు :**

బెంగళూరులో మైక్రోసాఫ్ట్? పేరుతో అమెరికన్? పౌరులను లక్ష్యంగా చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్న ముఠాను కర్ణాటక పోలీసులు అరెస్టు చేశారు. 'మస్క్ కమ్యునికేషన్' అనే నకిలీ సాఫ్ట్?వేర్ సంస్థను నిర్వహిస్తూ ఈ మోసాలకు పాల్పడుతున్న 21 మందిని అరెస్టు చేశారు.




**ఎలా మోసాలు చేశారంటే?**

ఈ ముఠా సభ్యులు బెంగళూరులోని వైట్?ఫీల్డ్ మెయిన్?రోడ్డులోని సిగ్మా సాఫ్ట్? పార్క్?లో ఒక కార్యాలయాన్ని అద్దెకు తీసుకున్నారు. అక్కడే 'మస్క్ కమ్యునికేషన్?' పేరుతో నకిలీ కాల్? సెంటర్?ను నిర్వహించడం మొదలుపెట్టారు. వీరు ఫేస్?బుక్ యాడ్స్ ద్వారా, మాల్వేర్స్? ద్వారా అమెరికన్ పౌరుల కంప్యూటర్లను హ్యాక్ చేసేవారు. అంతేకాదు వారి సిస్టమ్?ను ఫ్రీజ్ చేసి, స్క్రీన్?పై మెక్రోసాఫ్ట్? టెక్నికల్ సపోర్ట్ నంబర్ కనబడేలా చేసేవారు. పొరపాటున బాధితులు ఆ నంబర్?కు కాల్? చేస్తే, తాము మైక్రోసాఫ్ట్? ప్రతినిధులమని చెప్పేవారు. లేదా ఫెడరల్? ట్రేడ్ కమిషన్? (ఎఫ్?టీసీ) అధికారులమని నమ్మించేవారు. సదరు బాధితులపై మనీ లాండరింగ్ కేసులు నమోదు అయ్యాయని బెదిరించి, కేసు నుంచి బయటపడేయాలంటే పెద్ద మొత్తంలో డబ్బులు లేదా క్రిప్టోకరెన్సీ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేసేవారు. ఈ విధంగా ఎంతో మందిని మోసం చేసింది ఈ ముఠా. దీనితో బాధితుల ఫిర్యాదు మేరకు సైబర్ కమాండర్ సెంటర్? రంగంలోకి దిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు వారిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నాం" అని పోలీసులు తెలిపారు.

ఈ ఆపరేషన్?లో నకిలీ సెంటర్?లో పనిచేస్తున్న 21 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి కంప్యూటర్లు, ల్యాప్?టాప్?లు, హార్డ్? డిస్క్?లు, మొబైల్ ఫోన్లు మొదలైన డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. తరువాత వైట్?ఫీల్డ్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్?లో నిందితులపై ఐటీ చట్టంలోని 66, 66(సీ) సెక్షన్లు, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్?)లోని 318 (4) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ?అయితే ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన కంపెనీ యజమాని ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

**సైబర్ మోసాల పట్ల జరజాగ్రత్త**

టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తరువాత సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. నిరక్షరాస్యులే కాదు ఉన్నత విద్యావంతులు కూడా వీటి బారిన పడుతున్నారు. అందుకే ఇటువంటి సైబర్ మోసాలకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి. ముఖ్యంగా సైబర్ భద్రత గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. సైబర్ బెదిరింపులకు అడ్డుకట్ట వేసేందుకు, వాటి నుంచి మిమ్మల్ని అప్రమత్తం చేసేందుకు 'ఎం-కవచ్? 2' యాప్ వాడాలి. ఇది మీ డిజిటల్ గోప్యతకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇది మీ ఫోన్? లేదా గ్యాడ్జెట్?కు వచ్చే అనుమానాస్పద మెసేజులు, మెయిల్స్ లింకులను గుర్తిస్తుంది. అంతేకాదు నిషేధిత యాప్?లను గుర్తించి మిమ్మల్ని అలర్ట్ చేస్తుంది. ఇది ఫోన్?లోని భద్రత లోపాలను సులభంగా పసిగట్టి మన స్మార్ట్ ఫోన్?కు మరింత భద్రత కల్పిస్తుంది. ఈ యాప్? గూగుల్ ప్లేస్టోర్?లో అందుబాటులో ఉంది. దీనిని మీరు ఉచితంగా వాడుకోవచ్చు.



## నాణ్యతలేని సిమెంట్ రోడ్డు నిర్మాణం

- పట్టించుకోని అధికారులు

**టీ మీడియా, నవంబర్ 16,ముత్తారం :**

మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన రూ.5 లక్షల సిమెంట్ రోడ్డు పనులు నాసిరకంగా చేస్తున్నారని ఏఈ జగదీష్ ను చరవాణిలో గ్రామస్తులు సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో డిఈని సంప్రదించగా ముత్తారంలో సీసీ రోడ్డు పనులు నాసిరకంగా చేస్తున్నారని, అడగగా వర్క్ వద్ద అధికారులు ఎవరూ లేరని చెప్పడంతో వెంటనే ఏఈ పంపిస్తామన్నారు.

ఆదివారం సెలవు దినం కావడంతో ఇదే అదునుగా భావించిన కాంట్రాక్టు ఇష్టానుసారంగా రోడ్డు చదును చేసి డస్ట్ పోయకపోవడం, మట్టిపై నేరుగా కాంక్రీట్ చేయడం లేదని, సిమెంటు గ్రానివర్ నిష్పత్తులు సరిగా లేకపోవడం అంతలోనే వచ్చిన ఏఈని గ్రామస్తులు నిలదీయడంతో పని నాశరకంగా ఉందని గుర్తించి నిలిపివేశారు. ఇప్పటికే వేసిన నాసిరకం కాంక్రీట్ ను పూర్తిగా తొలగించి మళ్లీ ప్రమాణాలకు అనుగుణంగా వేయాలని సహాయక ఇంజనీరు నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

## నేడు మండల కేంద్రంలో మహాపడిపూజ

- మొండ్రు పుల్లయ్య గురుస్వామి


**టీ మీడియా, నవంబర్ 16 , కామేపల్లి:**



కామేపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప ట్రస్ట్ (సేవా సమితి) ఆధ్వర్యంలో ఈనెల 17న సోమవారం రాత్రి వైభవంగా మహా పడిపూజ,హోమగుండం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మొండ్రు పుల్లయ్య గురుస్వామి తెలిపారు.ఆదివారం కామేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మహా పడిపూజ,హోమగుండం నకన సంకీర్తన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.ఈనెల 17న కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో రాత్రి 7:5 గంటలకు మహా పడిపూజ,రాత్రిరాత్రి 9:2 గంటలకు హోమగుండం ప్రవేశం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వేడుకలలో అయ్యప్ప స్వాములు. హనుమాన్ స్వాములు,భవాని మాతలు,రామ స్వాములు అయ్యప్ప భక్తులు,గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావలని కోరారు. అనంతరం స్వాములకు అల్పాహారం(సద్ది)ని ఏర్పాటు చేసినట్లు పుల్లయ్య గురుస్వామి తెలిపారు.వేడుకల పూర్తి వివరాలను 8790885702 సెల్ నంబర్ ద్వారా తెలుసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప ట్రస్ట్ సేవా సమితి ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే, జపాన్ బృందం

**టి మీడియా ,నవంబర్ 16,చిన్న చింతకుంట:**



మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలంలోని అమ్మా పురం గ్రామ సమీపంలో వెలిసిన కురుమూర్తి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వామివారిని ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే ఆలా వేంకటేశ్వర రెడ్డి దంపతులు వేరువేరు సమయంలో దర్శించుకున్నారు. అలాగే జపాన్ కు చెందిన నగోయా అసోసియేషన్ చైర్మన్ కేంజీ ఒకుమురా,సింగిరెడ్డి రవీంద్ర రెడ్డి,నరేందర్ రెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి దంపతులు,నాయకులు జగదభి రామ్ రెడ్డి లు స్వామి వారిని దర్శించుకున్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు

**టీ మీడియా, నవంబర్ 16,రామగిరి :**



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామని ఇది రైతు ప్రభుత్వమని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. మండలంలోనీ లొంగకేసారం, కల్వచర్ల, నవాబ్ పేట, రత్నాపూర్, లద్నా పూర్, రాజాపూర్, ముస్యాల గ్రామాల్లో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ లతో కలిసి ఏఎంసి చైర్మన్ వైనాల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు.ప్రభుత్వం మద్దతు ధరతో రైతులకు మేలు చేసే విధంగా గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రైతుకు సౌకర్యకరంగా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని పేర్కొన్నారు. గత సర్కార్ పాలు తప్ప ఐదు కిలోల వరకు కోత విధించేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రాణి, వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుగులోతు ప్రవీణ్ నాయక్, సిద్ధం మురళీకృష్ణ, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎండి మంజూర్, ఆరెల్లి కొండయ్య, ముత్యాల శ్రీనివాస్, వరం రామచంద్రరావు, స్వామి గౌడ్, కాటసత్యం, లల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్తీక మాస వన భోజనాలు

**-పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్..**

**టీ మీడియా, నవంబర్ 16,వేములవాడ:**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తిక మాస వన భోజనాలల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. నిర్వాహకులకు శుభాకాంక్ష తెలిపారు. అనంతరం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలయ అర్చకులు వేదో ఆశీర్వచనం అందించారు. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని విప్ వేడుకొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం చేపూరి నాగరాజు వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కనపర్తి రాకేష్, కాంగ్రెస్ నాయకులు గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మేలు చేయాలి..

**- అదనపు ఎస్పీ మహేందర్**

**టీ మీడియా, నవంబర్ 16,పాపన్నపేట :**




సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథంతో ఉండాలని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎన్ఎస్-ఎస్ ప్రత్యేక శిబిరంను మల్లంపేటలో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో ఇతరులకు సేవ చేయడం అనేది కేవలం స్వచ్ఛంద సంస్థల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యతని, తమవంతుగా ఇతరులకు సహాయం చేయాలని సూచించారు.

ఎన్ఎస్ఎస్ వాలంటరీగా చాలా విషయాలు తెలుసుకోవడానికి ఈ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. 13 క్యాంపులలో ఎన్ఎస్ఎస్ వాలంటరీగా నేను కూడా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ చైర్మన్ నర్సింలు, ప్రోగ్రాం ఆఫీసర్ జూలకంటి శ్రీనివాస్, అధ్యాపకులు ప్రవీణ్, సంతోష్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేపాలీ గ్యాంగ్ భారీ చోరీ

- యజమాని కాళ్లు, చేతులు కట్టేసి

**టీ మీడియా, నవంబర్ 16, హైదరాబాద్ బ్యూరో:**

హైదరాబాద్ నగరంలోని కారా?నా పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ దొంగతనం జరిగింది. గన్‌రాక్ ఎన్‌క్లేవ్‌లో కెప్టెన్ గిరి (75) అనే వ్యక్తి ఇంట్లో నేపాల్ ముఠా ఈ దొంగతనానికి పాల్పడింది. గిరి ఇంట్లో పని చేసే నేపాల్‌కు చెందిన వ్యక్తి మరో నలుగురితో కలిసి ఈ చోరీ చేశాడు. నేపాల్ ముఠా ఇంటి యజమానిపై కర్రలతో దాడి చేసిన అనంతరం అతడిని కట్టేశారు. సినీ ఫక్కీలో ఇంటి యజమాని కాళ్లు చేతులు కట్టేసి, మూతికి ప్లాస్టర్ వేశారు.అనంతరం దాదాపు రూ.50 లక్షల విలువ చేసే బంగారు నగలతో పాటు నగదును నేపాల్ ముఠా ఎత్తుకెళ్లింది. యజమాని ఒంటిపై ఉన్న నగలను సైతం లాక్కొని పరారయ్యారు. ఆయన ముఖానికి, కాళ్లకు




గాయాలయ్యాయి. 25 తులాలకు పైగా బంగారం, రూ.23 లక్షల నగదును దొంగలు చోరీ చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ చోరీపై కారా?నా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేపాలీ గ్యాంగ్?ను పట్టుకునేందుకు పోలీసులు 6 బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా గిరి ఇంట్లో పని చేస్తున్న ఇద్దరు నేపాలీ దంపతులు, పక్కా ప్రణాళిక ప్రకారం దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు. క్రైమ్ టీమ్?లతో సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.6 బృందాలతో గాలింపు చర్యలు చేపట్టాం : చోరీ జరిగినప్పుడు యజమాని గిరి ఒక్కడే ఇంట్లో ఉన్నారని కారా?నా ఏసీపీ రమేశ్ తెలిపారు. గిరి భార్య పంజాగుట్టలోని బంధువుల ఇంటికి వెళ్లారని చెప్పారు. ఇంట్లో పని చేస్తున్న నేపాలీ దంపతులు రాజు, పూజ, మరో నలుగురు దొంగతనం చేశారని అన్నారు. నిద్రిస్తున్న గిరిని తాళ్లతో కట్టేసి నోటికి ప్లాస్టర్ వేశారని, మత్తు మందు తాగించే ప్రయత్నం చేయగా ఇంటి యజమని వారిని అడ్డుకున్నాడని తెలిపారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారం దోచుకున్నారని, గిరి ఒంటిపై ఉన్న బంగారాన్ని కూడా తీసుకెళ్లారని తెలిపారు. పక్కింటి వాళ్ల సహాయంతో గిరి పోలీసులను సంప్రదించాడని అన్నారు. కేసు నమోదు చేసి ఆరు బృందాలతో గాలింపు చేస్తున్నామని, ఇంట్లో పని చేసే మరో మహిళకు కూడా మత్తు మందు ఇచ్చారని, అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని వివరించారు.

# హంతకులను తేల్చేవరకూ పోరాటం

- 19న రౌండ్ టేబుల్ సమావేశం
- పోలీసు కార్యాలయాల ముట్టడికి కార్యాచర
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

**టీ మీడియా, నవంబర్ 16, ఖమ్మం ప్రతినిధి:**

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతుసంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష, కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్గావు తెలిపారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపీతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీనికి ప్రజాస్వామ్య, ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని, నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. సామినేని హత్య కేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అఖిలపక్షాలు, ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు.



**కానరాని వారికోసం అన్వేషణ**

సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు. హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేసి.. రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయి? ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఆర్థిక సమస్యలు ఏమున్నాయి?.... రామారావు కుమారులు, కుమార్తె, మనవళ్లు, మనవరాళ్లు వాళ్లు చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో వారికి శత్రువులు ఎవరున్నారు? అని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేరస్తులు ఫలానా వాళ్లు అంటే వాళ్లను విచారించకపోగా, హత్య జరిగిన రోజు ఆ గ్రామ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రెస్మీట్లు పెట్టి ఏ తప్పుడు ఆరోపణలైతే చేశారో ఆ ప్రచారాలకు అనుగుణంగా పోలీసు విచారణ సాగుతోందన్నారు. ఇలా ఎన్ని రోజులు పోలీసు విచారణ సాగించినా దోషులు తేలే పరిస్థితి లేదన్నారు. ఇదీ రాజకీయ హత్య అంటే పోలీసు కమిషనర్ ఏమాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లా అత్యున్నతమైన పోలీసు అధికారే ఇలా ఉన్నారంటే ఏ మేరకు అధికార పార్టీ ఒత్తిడి పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ హత్య వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎవరంటే... వారిపైనే పోలీసు కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించటం సరైన పద్ధతి కాదన్నారు. తాము పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పెడదామని భావించే వ్యక్తిని, తమ పార్టీ పూర్తికాలం కార్యకర్తను, తమ పార్టీకి చెందిన రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేశు విచారణకు రమ్మని మధిర సీఐ ఫోన్ చేయటాన్ని బట్టి విచారణ ఎంత పక్కదోవ పట్టేలా వెళుతుందో అర్థం చేసుకోవచ్చని విశ్లేషించారు.

**నేరస్తుల అరెస్ట్ చేసేదాకా ఉద్యమం**

ఈ సమస్యను ఇలా వదలకుండా నేరస్తులను అరెస్ట్ చేసే దాకా ఉద్యమించాలని నిర్ణయించుకున్నామని సుదర్శన్రావు అన్నారు. దీనిలో భాగంగానే 19న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఆందోళనలు, పోలీసు కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. అజాతశత్రువు, మచ్చలేని మనిషి రామారావు హత్యపై సమాజమంతా స్పందించాలన్నారు. ఈ హత్యాకాండను నిరసిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మర్యాదగా మాట్లాడండి

- సిబ్బందికి ఆర్టీసీ సూచన
- ఉద్యోగుల స్థానంలో పిల్లలకు అవకాశం

**టీ మీడియా, నవంబర్ 16, హైదరాబాద్ బ్యూరో:**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోంది. ప్రయాణాలకే కాకుండా కార్గో రవాణాలోనూ ఆర్టీసీ ప్రముఖంగా వ్యవహరిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకంగా మహాలక్ష్మి పథకం ప్రారంభించింది. దీంతో సుదూర ప్రాంతాలకు సైతం వారు సులువుగా ప్రయాణాలు సాగించగలుగుతున్నారు. దీనితో పాటు పండగల సందర్భంగా, ఆలయాల సందర్శనలకు ప్రత్యేక సర్వీసులను నడుపుతుంది.అయితే ప్రయాణాలు చేసే సమయాల్లో కొన్ని సార్లు డ్రైవర్లు, కండక్టర్ల నుంచి దురుసుగా వ్యవహరిస్తున్నారని, పరుష పదజాలంతో మాట్లాడుతున్నారని తరచుగా చూస్తునే ఉంటాం. వీటిపై అనేక సార్లు ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై యాజమాన్యం తాజాగా స్పందించింది. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించింది. వివరాల్లోకి వెళితే,

**రీజియన్ల వారీగా సమావేశాలు**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కొత్త క్రమశిక్షణ దిశగా అడుగులు వేస్తోంది. అదే సమయంలో ఆరోగ్య సమస్యలున్న ఉద్యోగుల సేవల విషయంపైనా దృష్టి సారించింది. ఆర్టీసీలో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది వేలకు పైగా బస్సులున్నాయి. అవి రోజూ 42 లక్షల కిలో మీటర్ల మేర తిరుగుతూ, సగటున 58 లక్షల మంది ప్రయాణికుల్ని గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ఇటీవల ఆర్టీసీ యాజమాన్యం ఇటీవల రీజియన్ల వారీగా అధికారులతో సమావేశాలు నిర్వహించింది.

**క్రమశిక్షణ దిశగా అడుగులు**

రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయి విషయాలు తెలుసుకుంటూనే ఉద్యోగుల పనితీరు, వారి ప్రవర్తన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రయాణికులతో కండక్టర్లు, డ్రైవర్లు మాట్లాడే తీరుపై ఆర్టీసీకి ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని తగ్గించడంపై ఆర్టీసీ యాజమాన్యం దృష్టి పెట్టింది. 'ప్రయాణికులతో స్నేహపూర్వకంగా, మర్యాదగా వ్యవహరించాలి. వారి మనసు నొప్పించేలా మాట్లాడొద్దు. ఇలాంటి ఘటనలకు సంబంధించిన ఫిర్యాదులు రావొద్దు' అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**సిబ్బందిని ప్రొత్సహించేలా :**

వీటితో పాటు డ్రైవర్లు, కండక్టర్లతో కొందరు అధికారులు, సూపర్ ?వైజర్లు వ్యవహరించే తీరు విషయం పైనా ఫిర్యాదులు అందుతున్నాయి. అవమానకరంగా కాకుండా వారిని ప్రోత్సహించేలా మాట్లాడాలని అధికారులు, సూపర్?వైజర్లను ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులతో దురుసుగా మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేసినట్లు సమాచారం.

**అనారోగ్యంగా ఉన్న ఉద్యోగుల స్థానంలో**



సంస్థలో క్రమశిక్షణతో పాటు సిబ్బంది ఆరోగ్య సమస్యలపై కూడా ఉన్నతాధికారులు దృష్టిసారించారు. అనారోగ్య సమస్యలతో కొందరు ఎక్కువగా సెలవులు పెట్టడంతో బస్? ట్రిప్?లను క్యాన్సిల్ చేయాల్సి వస్తోందని గుర్తించారు. ఇలా ఆరోగ్యం బాగోలేక విధులకు అన్?ఫిట్?గా ఉండే ఉద్యోగుల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించే విషయంపై అధికారులు ఇటీవల సమావేశాల్లో ఆలోచించినట్లు తెలిసింది.

**ఖర్చులు తగ్గించేందుకు అడుగులు**

ఆర్టీసీ నిర్వహణ వ్యయంలో ఉద్యోగుల వేతనాలు, డీజిల్ ఖర్చులు ప్రధానమైనవి. బస్సులకు అధిక మైలేజీ వచ్చేలా, డీజిల్ వినియోగాన్ని తగ్గించేలా వాహనాలను నడపాలని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. టైర్ల జీవితకాలం పెంచడం, బ్రేక్?డౌన్?లు తగ్గించడం, స్పేర్?పార్టుల వాడకం మరింత సమర్థంగా ఉండాలని నిర్ణయించింది.ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం అని సంస్థ చెబుతుంది. దీనికి అనుగుణంగా ప్రయాణికులకు, ఉద్యోగుల మెరుగైన సేవలు అందేలా చర్యలు ప్రారంభించడంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఐదుగురి పై కేసు నమోదు
- రూ.23,500 నగదు, 3సెల్ ఫోన్లు, బైక్ స్వాధీనం

**టీ మీడియా, నవంబర్ 16, సింగరేణి (కారేపల్లి):**

సింగరేణి మండల పరిధిలోని సూర్యా తండా గ్రామ శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు ఆదివారం సాయంత్రం దాడులు జరిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సూర్యా తండా సమీపంలో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో మా సిబ్బంది తో కలసి పేకాట స్థావరంపై దాడిచేశారన్నారు. పేకాట ఆడుతున్న వారినుంచి రూ.23,500 నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారన్నారు. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని పోలీసులు




అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఓంకార్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు. పేకాట ఆడుతున్న వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బైరు.గోపి తెలిపారు.